rni: teltel/2022/83842

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 278 మంగళవారం 07 - 07 - 2026 పేజీలు : 4 వెల : 3/-

# కాలగర్భంలో కాకతీయుల వైభవం!

- శిథిలావస్థలో బయ్యారం 'పెద్ద చెరువు'..
- పట్టించుకోని పురాతత్వ, నీటిపారుదల శాఖలు
- తెలంగాణకు జలసిరినిచ్చిన కాకతీయుల వారసత్వానికి ఘోర అవమానం
- పాలకుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా చారిత్రక కట్టడాలు..
- కన్నీరు పెడుతున్న బయ్యారం శాసనం

బయ్యారం, జూలై 6 :(ప్రభాత గమనం)



2

బయ్యారం, జూలై 6 (ప్రభాత గమనం) : తెలంగాణ గడ్డపై చెరువులను, బావులను తవ్వించి, ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేసిన ఘనత కాకతీయ చక్రవర్తులకే దక్కుతుంది. నాడు వారు నిర్మించిన అద్భుత జల వనరులే నేటికీ తెలంగాణకు అన్నపూర్ణలుగా విరాజిల్లుతున్నాయి. కానీ, కాలక్రమేణా ఆ మహనీయుల చరిత్ర, వారు నిర్మించిన కట్టడాలు రోజురోజుకూ కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇందుకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది చారిత్రక బయ్యారం పెద్ద చెరువు. అధికారుల ఘోర నిర్లక్ష్యం, పాలకుల అనాలోచిత విధానాల వల్ల కాకతీయ సామ్రాజ్యపు అపురూప కట్టడాలు నేడు శిథిలావస్థకు చేరుకుని, ఆనాటి వైభవానికి చరమగీతం పాడుతున్నాయి.కాకతీయ సామ్రాజ్యానికి చెందిన మైలాంబ (గణపతిదేవ చక్రవర్తి సోదరి) బయ్యారంలో ఈ పెద్ద చెరువును తవ్వించి, ఇక్కడి శాసనాన్ని ప్రతిష్ఠించినట్లు చరిత్ర చెబుతోంది. ఆనాడు వేల ఎకరాలకు సాగునీరు, వేలాది మందికి తాగునీరు అందించిన ఈ చెరువు.. నేడు పాలకుల అలసత్వానికి బలవుతోంది. చెరువు పరిసరాల్లోని కాకతీయుల నాటి కట్టడాలు, రాతి స్తంభాలు, చారిత్రక ఘాట్లు, తూములు ప్రస్తుతం పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో నిండిపోయాయి. ఎంతో విలువైన బయ్యారం కాకతీయ శాసనం, ఆనాటి శిలా శిల్పాలు రక్షణ లేక ఎండకు ఎండి, వానకు

## ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

- హనుమకొండ పోలీస్ స్టేషన్ తనిఖీ
- ప్రజలకు సత్వర న్యాయం అందించాలి
- మర్యాదపూర్వక సేవలపై కమిషనర్ ఆదేశం

2



వరంగల్, జూలై 6 (ప్రభాత గమనం) : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్

## ఖరీఫ్‌కు సన్నద్ధం కావాలి



- రైతుకు ప్రభుత్వం అండగా నిలవాలి
- విత్తనాల కొరతకు తావివ్వొద్దు
- సాగుకు ముందే భరోసా కల్పించాలి
- క్షేత్రస్థాయిలో పటిష్ఠ పర్యవేక్షణ అవసరం
- రైతు అవసరాలే ప్రభుత్వ ప్రాధాన్యం కావాలి

2

డెస్క్, జూలై 6 (ప్రభాత గమనం) : రాష్ట్రంలో ఖరీఫ్ సాగు ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వర్షాలు అనుకూలంగా ఉండే అవకాశాల నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉన్నందున రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లాల వారీగా అవసరమైన నిల్వలను ముందుగానే సిద్ధం చేయాలి. గతంలో

## బయ్యారం మండలంలో 'బెల్ట్' భాగోతం

- ఇస్లాపురంలో జోరుగా అక్రమ మద్యం దందా
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- గ్రామాల్లో చిచ్చు రేపుతున్న మద్యం మహమ్మారి
- చర్యలు తీసుకోవాలని మహిళలు గ్రామస్తుల డిమాండ్

3

## ప్రభుత్వ పాఠశాలలపై కలెక్టర్ల ప్రత్యేక దృష్టి

- రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల తనిఖీలు
- విద్యార్థులతో కలిసి పాఠాలు
- విద్యా ప్రమాణాలపై సమీక్ష



2

## అమర్‌నాథ్ యాత్రకు కట్టుదిట్ట భద్రత

- సంయుక్తంగా భద్రతా ఏర్పాట్లు
- యాత్రికులకు నిరంతర సేవలు
- అప్రమత్తంగా భద్రతా బలగాలు

2

శ్రీనగర్,జూలై 6 (ప్రభాత గమనం) : అమర్‌నాథ్ యాత్ర2026ను సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు సశస్త్ర సీమా బల్ (ఎస్-ఎస్‌బీ), జమ్మూ కశ్మీర్ పోలీసులు, భారత సైన్యం, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు సంయుక్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాయి. యాత్రికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ అన్ని మార్గాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి. యాత్రా మార్గాల్లో భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రతి యాత్రికుడికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక భద్రతా చర్యలు అమలు

# చరిత్ర సాక్షిగా చేతులెత్తేసిన పాలకులు..

# కాలగర్భంలో కాకతీయుల వైభవం!

మొదటిపేజీ తరువాయి నానుతూ.. కాల గర్భంలో కలిసిపోయే స్థితికి చేరుకున్నాయి.చరిత్రను కాపాడాల్సిన పురాతత్వ శాఖ , చెరువులను పర్యవేక్షించాల్సిన నీటిపారుదల శాఖ ఈ రెండూ బయ్యారం పెద్ద చెరువు విషయంలో పూర్తిగా చేతులెత్తేసాయి. చెరువు కట్టలు బలహీనపడుతున్నా, చారిత్రక కట్టడాలు కూలిపోతున్నా కనీసం



కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యాడు. “తెలంగాణ సంస్కృతి, కాకతీయుల వారసత్వం మాకు ప్రాణం” అని వేదికలపై గొప్పలు చెప్పుకునే ప్రజాప్రతినిధులు.. క్షేత్రస్థాయికి వచ్చేసరికి బయ్యారం చెరువు దుస్థితిని పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు, చరిత్రకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.”ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా అద్భుతమైన చైన్-లింక్ (గొలుసుకట్టు) చెరువుల వ్యవస్థను మనకు అందించింది కాకతీయులు. బయ్యారం పెద్ద చెరువు కేవలం ఒక నీటి వనరు కాదు, అది తెలంగాణ అస్తిత్వానికి, ఆనాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీక. అలాంటి చెరువును, దాని పరిసర ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా మార్చాల్సింది పోయి, ఇలా శిథిలావస్థకు వదిలేయడం అత్యంత విచారకరం. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవకపోతే కాకతీయుల చరిత్ర కేవలం పుస్తకాలకే పరిమితమవుతుంది” అని పలువురు చరిత్రకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బయ్యారం పెద్ద చెరువును తక్షణమే పునరుద్ధరించాలని, చారిత్రక కట్టడాల చుట్టూ రక్షణ గోడలు నిర్మించాలని, ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని స్థానిక యువత, స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ఏళ్లుగా వినతిపత్రాలు ఇస్తూనే ఉన్నారు. అయినా అధికారుల వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. నిధుల కొరత నెపంతోనో, లేదా నిర్లక్ష్యంతోనో ప్రాచీన సంపదను నాశనం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తెలంగాణ గడ్డపై కాకతీయుల ముద్ర చెరిగిపోకుండా ఉండాలంటే.. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ప్రత్యేక నిధులు కేటాయించి బయ్యారం పెద్ద చెరువు పరిరక్షణకు చర్యలు చేపట్టాలి. పురాతత్వ శాఖ ప్రత్యేక బృందాన్ని పంపి, ఇక్కడి చారిత్రక కట్టడాలను, శాసనాలను భద్రపరచాలి. లేనిపక్షంలో, భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవనే సత్యాన్ని పాలకులు గుర్తించాలి. ఇప్పటికైనా అధికారులు కదలుతారా.. లేక కాకతీయుల మహోజ్వల చరిత్రను కాలగర్భంలో కలిసిపోనిస్తారా.. అనేది వేచి చూడాలి!



# ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

మొదటిపేజీ తరువాయి కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశించారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం తొలిసారిగా హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను తనిఖీ చేసి, వాటి స్వాధీనానికి గల కారణాలు, కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులు, కేసుల నమోదు విధానం, పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో సమావేశమైన కమిషనర్, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి ఫిర్యాదుదారులకు రసీదు అందించాలని, పోలీసులు వెంటనే స్పందించారనే నమ్మకం ప్రజల్లో కలిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే



ప్రజలను అనవసరంగా ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే అత్యవసర ఫిర్యాదులపై విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.శాఖాపరమైన ఫిర్యాదులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో స్వీకరించాలని, వాటి పరిష్కార ప్రక్రియను స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు.ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించే విధంగా వ్యవస్థ పనిచేయాలని తెలిపారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీపీలు నర్సింహారావు, సత్యనారాయణ, హనుమకొండ పోలీస్ స్టేషన్ అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని కమిషనర్ ఎన్. శ్వేత పునరుద్ఘాటించారు.

# ప్రభుత్వ పాఠశాలలపై కలెక్టర్ల ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి హైదరాబాద్,జూలై 6 (ప్రభాత గమనం) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చే దిశగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పలువురు కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో



మమేకమవుతూ బోధనా విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలను సందర్శించిన కలెక్టర్లు తరగతి గదుల్లో విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించి, వారి అభ్యాస సామర్థ్యాన్ని అంచనా వేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకుని మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు చర్యలు సూచించారు.అలాగే తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్లు ప్రోత్సహించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని వారికి సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరును నిరంతరం సమీక్షిస్తూ విద్యా ప్రమాణాలను మరింత బలోపేతం చేసే చర్యలు కొనసాగనున్నాయని అధికారులు వెల్లడించారు.

# అమర్‌నాథ్ యాత్రకు కట్టుదిట్ట భద్రత



మొదటిపేజీ తరువాయి చేస్తున్నారు.యాత్రికులకు మార్గదర్శనం చేయడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా భద్రతా బలగాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. యాత్ర నిరంతరాయంగా కొనసాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.సేవ, భద్రత,సౌభ్రాతృత్వం లక్ష్యంగా ఎస్ఎస్‌బీ సిబ్బంది యాత్రికులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మానవతా దృక్పథంతో విధులు నిర్వర్తిస్తు న్నారు. భద్రతతో పాటు యాత్రికుల సౌకర్యాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.యాత్ర మార్గాల్లో నిరంతర గస్తీ, తనిఖీలు, నిఘా వ్యవస్థను మరింత బలో పేతం చేసినట్లు అధికారులు తెలిపారు.కేంద్ర,రాష్ట్ర భద్రతా బలగా ల సమన్వయంతో యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు కొనసాగుతున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తరలివస్తున్న భక్తులు ప్రశాం తంగా అమర్‌నాథ్ దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు.యాత్ర విజయవం తంగా కొనసాగేందుకు భద్రతా బలగాలు నిరంతరం అప్రమత్తంగా సేవలందిస్తున్నాయి.

# ఖరీఫ్‌కు సన్నద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, సోయాబీన్ వంటి ప్రధాన పంటల సాగు పెద్దఎత్తున జరుగుతుంది. ఈ సమయంలో విత్తనాలు లేదా ఎరువుల కొరత ఏర్పడితే రైతుల సాగు ఆలస్యమై దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. అందువల్ల రైతుల అవసరాలను ముందుగానే అంచనా వేసి, ప్రతి మండలం, గ్రామ స్థాయిలో సరిపడా నిల్వలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ధృవీకరించిన విత్తనాలనే రైతులకు అందించేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరం.ఎరువుల విషయంలో కృత్రిమ కొరత సృష్టించడం, అక్రమ నిల్వలు ఉంచడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. యూరియా, డీఏపీ, ఎన్‌పీకే, పొటాష్ వంటి ఎరువులను అవసరానికి అనుగుణంగా అన్ని ప్రాంతాలకు సరఫరా చేసేలా ముందస్తు కార్యాచరణ రూపొందించాలి. మార్కెట్‌లో ఎరువుల లభ్యతపై వ్యవసాయ శాఖ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రైతులు కూడా గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలి. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు సంబంధించిన రసీదులు భద్రంగా ఉంచుకోవాలని సూచించాలి. నకిలీ విత్తనాలు లేదా నాణ్యత లేని ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించేలా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలి. రైతులకు సాంకేతిక సూచనలు అందించడంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలి.వాతావరణ మార్పులు, తెగుళ్ల ప్రభావం, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు అందించాల్సిన అవసరం ఉంది. పంటల ఎంపిక నుంచి కోత వరకు ప్రతి దశలో శాస్త్రీయ సలహాలు అందితే ఉత్పాదకత పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే వ్యవసాయ శాఖ, వాతావరణ శాఖ, పరిశోధనా సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు ఖచ్చితమైన సమాచారం అందించాలి. ఖరీఫ్ సీజన్ విజయవంతమైతే రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు లభిస్తుంది. అందుకే రైతు పొలంలో అడుగుపెట్టే ముందే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి. విత్తనం నుంచి ఎరువు వరకు, అవగాహన నుంచి మార్కెట్ వరకు ప్రతి అంశంలో రైతుకు అండగా నిలిచి, ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటేనే ఈ ఖరీఫ్ సీజన్ ఆశించిన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుంది.

# ఉగ్రదాడిలో ఇద్దరు జవాన్ల మృతి

**ఇంఫాల్ :** మణిపూర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఉఖ్రుల్ జిల్లాలో సోమవారం అస్సాం రైఫిల్స్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రవాదులు ఘాతుక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు అస్సాం రైఫిల్స్ జవాన్లు అమరులయ్యారు. పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉఖ్రుల్ జిల్లాలో భద్రతా విధులు నిర్వహిస్తున్న జవాన్ల కాన్వాయ్ లక్ష్యంగా ఉగ్రవాదులు ముందుగా శక్తివంతమైన ఐఈడీ పేల్చారు. అనంతరం కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఆకస్మిక దాడితో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాడి జరిగిన వెంటనే అదనపు భద్రతా బలగాలు, సైనిక దళాలు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన జవాన్లను సమీప ఆసుపత్రులకు తరలించాయి. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ఉఖ్రుల్ జిల్లా పరిసర ప్రాంతాల్లో విస్తృత కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేసి, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ దాడికి ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించిందనే విషయంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. భద్రతా సంస్థలు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తూ దాడి వెనుక ఉన్న వారిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఘటనతో ఈశాన్య రాష్ట్రాల్లో భద్రతా పరిస్థితులపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది. అమరులైన జవాన్లకు కేంద్ర భద్రతా బలగాలు నివాళు లర్పించగా, ఉగ్రవాదులపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# బయ్యారం మండలంలో 'బెల్ట్' భాగోతం

- ఇస్లాపురంలో జోరుగా అక్రమ మద్యం దందా
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- గ్రామాల్లో చిచ్చు రేపుతున్న మద్యం మహమ్మారి
- చర్యలు తీసుకోవాలని మహిళలు, గ్రామస్తుల డిమాండ్

**బయ్యారం, జూలై 6:(ప్రభాత గమనం) :** మండల పరిధిలోని ఇస్లాపురం గ్రామంలో బెల్ట్ షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా కిరాణా దుకాణాలు, హోటళ్లు, ఇళ్ల మధ్యే యథేచ్ఛగా అక్రమ మద్యం విక్రయాలు జరుపుతున్నారు. అధికారిక వైన్ షాపులకు మించి ఈ బెల్ట్ షాపుల నిర్వాహకులు 24 గంటలూ అందుబాటులో ఉంటూ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.గ్రామంలో ఇంత బహిరంగంగా బెల్ట్ షాపుల దందా సాగుతున్నా, స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం కంటిచూపు కాననట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మామూళ్ల మత్తులో మునిగి తేలు తున్నారా? లేక అక్రమార్కులతో చేతు లు కలిపారా? అని గ్రామస్తులు బహిరం గంగానే ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. తనిఖీలు చేయాల్సిన అధికా రులు కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడక పోవడం గమ నార్హం.ఈ బెల్ట్ షాపుల సంస్కృతి వల్ల గ్రామంలోని యువత, కూలీలు మద్యానికి బానిసలవుతున్నారు. కష్టపడి సంపాదించిన డబ్బునంతా ఈ అక్రమ దుకాణాల్లో పోస్తుండటంతో ఎన్నో పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అర్ధరాత్రి దాటినా మందుబాబుల గొడవలతో గ్రామంలో ప్రశాంతత కరువైందని, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."గ్రామంలో బెల్ట్ షాపులను తక్షణమే అరికట్టాలి. ఉన్నతాధికారులు స్పందించి ఇస్లాపురంలో అక్రమ మద్యం విక్రయాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.





# సీతారామ ప్రాజెక్టు నిర్వాసితుల ఆగ్రహం

- కలెక్టరేట్ ఎదుట ధర్నా – ఆరేళ్లుగా పెండింగ్‌లోనే భూ నష్టపరిహారం
- 36 మంది రైతులకు అందని పైసలు.. గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు
- రైతుబంధు, బీమా లేక ఆర్థికంగా చితికిపోయాం: బాధితుల ఆవేదన

**గార్ల, జూలై 06:(ప్రభాత గమనం) :** సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ఆరేళ్లు గడుస్తున్నా నష్టపరిహారం చెల్లించక పోవడాన్ని నిరసిస్తూ బాధితులు ఉమ్మడిగా పోరుబాట పట్టారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భూనిర్వాసిత రైతులు భారీ ఆందోళన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి తమ గోడు వెళ్లబోసుక న్నారు.ఈ సంద ర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ మాట్లా డుతూ..ప్రభు త్వం, అధికారులు నిర్వాసిత రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం భూములు సేకరించిన సమయంలో.. ఎకరానికి రూ. 10.50 లక్షల (పదిన్నర లక్షల రూపాయలు) చొప్పున పరిహారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ, ఆరు సంవత్సరాలు గడుస్తున్నా గార్ల మండలానికి చెందిన 36 మంది సన్న, చిన్నకారు రైతులకు పైసా కూడా విదిల్చ కపోవడం అన్యాయమన్నారు.అధికారులు భూము లను స్వాధీనం చేసుకుని ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకుం టున్నా, రైతులకు మాత్రం కన్నీళ్లే మిగిలాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి రికార్డుల్లో మార్పులు జరగడం, చేతిలో సాగు భూమి లేకపోవడంతో గత ఆరేళ్లుగా తాము అటు రైతుబంధు (రైతు భరోసా), ఇటు రైతుబీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పూర్తిగా దూరమ య్యామని వాపోయారు. అటు పంటలు వేసుకోలేక, ఇటు నష్టపరిహారం అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ నిధులను విడుదల చేసి తమ్ము ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన వారిలో సీపీఎం మండల నాయకులు భాగం లోకేశ్వరరావు, వి. మోహన్, బి. రాందాస్, కె. రమేష్, జె. రమేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో భూ నిర్వాసిత బాధితులు, రైతులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం

**జనగాం, జులై 6 ,(ప్రభాత గమనం) :** ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జనగాం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన వినతులను కలెక్టర్‌కు అందజేశారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలించిన కలెక్టర్ బాధితులతో మాట్లాడి సమస్యల వివరాలు తెలుసుకున్నారు.వినతులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సమస్యను నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగేలా పనిచేయాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రతి శాఖ అధికారి ప్రజావాణి వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్ కేసులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.

# మద్దివంచ ఎంపీపీఎస్ పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

- పీడీఎస్‌యూ డిమాండ్
- ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ
- మూడేళ్లుగా నిలిచిన 'మన ఊరు – మన బడి' పనులు
- ఒకే గదిలో విద్యార్థుల అవస్థలు..
- పర్యవేక్షించని విద్యాశాఖ అధికారులు

**మద్దివంచ ,జూలై 6:(ప్రభాత గమనం) :** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం



మద్దివంచ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్‌ను పీడీఎస్‌యూ ప్రతినిధి బృందం కలిసి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసింది.అనంతరం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మునగాల మహేష్ మీడియాతో మాట్లాడుతూ.. 'మన ఊరు – మన బడి' కింద మద్దివంచ పాఠశాల ఎంపికైందని, నిర్మాణ పనులను కాంట్రాక్టర్ ప్రారంభించినప్పటికీ గత మూడేళ్లుగా ప్రభుత్వం నుండి ఆశించిన స్థాయిలో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పూర్తిగా అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆరోపించారు."గత ఎండాకాలంలో కాంట్రాక్టర్ క్లాస్ రూమ్‌లకు తలుపులు, కిటికీలు అమర్చారు. కానీ, బిల్లులు రాకపోవడంతో ఆ వేదనతో తిరిగి వాటిని ఊడబీక్కుని పట్టుకెళ్లారు. ఈ దుస్థితి కారణంగా ప్రస్తుతం విద్యార్థులంతా ఒకే గదిలో కూర్చోవాల్సి వస్తోంది. ఒకే రూమ్‌లో అన్ని తరగతుల పిల్లలు ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల ప్రాంగణం చుట్టూ రక్షణ గోడ (పహారీ గోడ) లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. వర్షాకాలం కావడంతో స్కూల్ ముందే వర్షపు నీరు భారీగా నిలిచిపోతోందని, దోమలు, ఈగలు చేరి విద్యార్థులు జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.దీనికితోడు, స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై కూడా వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు కనీస సమయపాలన పాటించడం లేదని, చిన్న పిల్లలకు కుళ్ళిపోయిన/పాడైపోయిన కోడిగుడ్లను ఇస్తున్నారని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యలన్నింటికీ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) లేదా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) క్షేత్రస్థాయిలో పాఠశాలలను పర్యవేక్షించడం లేదని పీడీఎస్‌యూ విమర్శించింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 'మన ఊరు – మన బడి' నిధులను వెంటనే విడుదల చేసి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, పాఠశాల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో పీడీఎస్‌యూ ప్రతినిధులు షబ్బీర్, రిహాన్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఒత్తిడి తగ్గించడంలో క్షమాభావం పాత్ర

దెస్క్, జులై 6 ,,(ప్రభాత గమనం) : నేటి వేగవంతమైన జీవితంలో ఒత్తిడి అనేది దాదాపు ప్రతి మనిషి జీవితంలో భాగమైపోయింది. ఉద్యోగ బాధ్యతలు, ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, సామాజిక ఒత్తిళ్లు, వ్యక్తిగత ఆశయాలు ఇలా అనేక కారణాలతో మానసిక ప్రశాంతత కరువవుతోంది. అయితే ఈ ఒత్తిడిని తగ్గించడంలో మనిషికి సహజంగా లభించే గొప్ప ఆయుధాల్లో క్షమాభావం ఒకటి. క్షమించడం అంటే జరిగిన అన్యాయాన్ని సమర్థించడం కాదు. మనసులో పేరుకుపోయిన కోపం, ద్వేషం, ప్రతీకార భావనలను విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితాన్ని ఎంచుకోవడం. అందుకే క్షమాభావం వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే కాదు, మానసిక ఆరోగ్యానికి కూడా బలమైన ఆధారం. చాలా మంది తమకు జరిగిన అన్యాయాన్ని సంవత్సరాల తరబడి మనసులో మోస్తుంటారు. ఎదుటి వ్యక్తిని శిక్షిస్తున్నామనే భావనతో ద్వేషాన్ని పెంచుకుంటారు. కానీ వాస్తవానికి ఆ ద్వేషం వల్ల ఎక్కువ నష్టపోయేది ఎదుటివారు కాదు, మనమే. నిరంతరం ప్రతికూల ఆలోచనల్లో జీవించడం వల్ల మనసు అలసిపోతుంది. నిద్రలేమి, ఆందోళన, చిరాకు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు పెరుగుతాయి. క్షమించడం ద్వారా ఈ మానసిక భారాన్ని దించేయగలిగితే ఒత్తిడి సహజంగానే తగ్గడం ప్రారంభమవుతుంది.ఆధునిక వైద్య పరిశోధనలు కూడా క్షమాభావం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని సూచిస్తున్నాయి. కోపం, ద్వేషం ఎక్కువకాలం కొనసాగితే ఒత్తిడి హార్మోన్లు అధికంగా విడుదలై రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. మరోవైపు క్షమించే మనస్తత్వం కలిగిన వ్యక్తుల్లో మానసిక ప్రశాంతత పెరగడంతో పాటు శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కుటుంబాల్లో పెరుగుతున్న విభేదాలకు కూడా క్షమాభావం గొప్ప పరిష్కారం. భార్యాభర్తల మధ్య, తల్లిదండ్రులు-పిల్లల మధ్య, అన్నదమ్ముల మధ్య చిన్న చిన్న అపార్థాలు పెద్ద గొడవలకు దారితీస్తున్నాయి. ప్రతి తప్పును జీవితాంతం గుర్తుంచుకోవడం వల్ల బంధాలు దెబ్బతింటాయి. కానీ ఒకరినొకరు అర్థం చేసుకుని క్షమించగలిగితే కుటుంబంలో ప్రేమ, విశ్వాసం, ఆప్యాయత మరింత బలపడతాయి. శాంతియుత కుటుంబ వాతావరణం ఒత్తిడిని తగ్గించే ప్రధాన ఆధారంగా నిలుస్తుంది.

సామాజిక మాధ్యమాల ప్రభావం పెరిగిన తర్వాత మనుషుల మధ్య విభేదాలు మరింత వేగంగా పెరుగుతున్నాయి. ఒక వ్యాఖ్య, ఒక సందేశం, ఒక అపార్థం గంటల వ్యవధిలోనే పెద్ద వివాదంగా మారుతోంది. ఇలాంటి సమయంలో ఆవేశానికి బదులుగా ఆలోచనకు, ప్రతీకారానికి బదులుగా క్షమాభావానికి ప్రాధాన్యం ఇస్తే అనేక సమస్యలు ప్రారంభంలోనే పరిష్కారమవుతాయి. సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ఈ విలువ అత్యంత అవసరం. క్షమించడం అనేది బలహీనత కాదు. అది మన భావోద్వేగాలను నియంత్రించగల సామర్థ్యానికి నిదర్శనం. తప్పు చేసిన వ్యక్తిని క్షమించడం అంటే అతని చర్యను సమర్థించడం కాదు. మన మనసును ప్రతికూల భావోద్వేగాల బంధనం నుంచి విముక్తి చేయడం. ఈ తేడాను అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే క్షమాభావం నిజమైన అర్థం తెలుస్తుంది. క్షమించే వ్యక్తి మనసు తేలికపడుతుంది. భవిష్యత్తుపై ఆశావహ దృక్పథం పెరుగుతుంది.పిల్లల్లో చిన్నప్పటి నుంచే క్షమించే గుణాన్ని పెంపొందించాల్సిన బాధ్యత కుటుంబం, విద్యాసంస్థలపై ఉంది. తప్పు చేసినప్పుడు క్షమాపణ చెప్పడం, ఇతరుల తప్పులను అర్థం చేసుకోవడం, కోపాన్ని అదుపులో పెట్టుకోవడం వంటి విలువలను చిన్న వయసులోనే నేర్పితే భవిష్యత్తులో ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది. మార్కులు, ఉద్యోగం, పోటీతో పాటు మానవీయ విలువలను బోధించడం కూడా నేటి విద్యలో ముఖ్య భాగం కావాలి. మహాత్మా గాంధీ నుంచి నెల్సన్ మండేలా వరకు ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన అనేక మంది నాయకులు క్షమాభావం ద్వారా గొప్ప మార్పులు తీసుకొచ్చారు. వారు ప్రతీకార మార్గాన్ని ఎంచుకుని ఉంటే సమాజం మరింత హింసను చూసేది. కానీ క్షమాభావం, సహనం, సంభాషణల ద్వారా



శాంతికి మార్గం చూపించారు. అందుకే క్షమించడం వ్యక్తిగత గుణం మాత్రమే కాదు, సామాజిక మార్పుకు కూడా పునాది.ఒత్తిడితో పోరాడేందుకు యోగా, ధ్యానం, వ్యాయామం, మంచి ఆహారం ఎంత అవసరమో, క్షమించే మనసు కూడా అంతే అవసరం. శరీరానికి విశ్రాంతి ఎంత ముఖ్యమో, మనసుకు క్షమాభావం అంత అవసరం. మనలో పేరుకుపోయిన కోపం, ద్వేషం, బాధలను విడిచిపెట్టగలిగితే జీవితం మరింత తేలికగా అనిపిస్తుంది. ప్రశాంతమైన మనసు మంచి నిర్ణయాలు తీసుకునే శక్తిని కూడా పెంచుతుంది. ప్రపంచ క్షమాపణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒకసారి తమ మనసును పరిశీలించుకోవాలి. ఎవరిపట్లైనా ద్వేషం, కోపం, ప్రతీకార భావన ఉంటే దానిని విడిచిపెట్టే ప్రయత్నం చేయాలి. క్షమించడం వల్ల ఎదుటివారి జీవితం మాత్రమే కాదు, మన జీవితమూ మారుతుంది. మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఆనందం, బలమైన బంధాలు అన్నీ క్షమాభావంతోనే ప్రారంభమవుతాయి. వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో మనిషికి అత్యంత అవసరమైన జీవన నైపుణ్యాల్లో క్షమించే గుణం కూడా ఒకటనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన సమయం ఇది. ప్రశాంతమైన మనసు మంచి నిర్ణయాలు తీసుకునే శక్తిని కూడా పెంచుతుంది. ప్రపంచ క్షమాపణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒకసారి తమ మనసును పరిశీలించుకోవాలి. ఎవరిపట్లైనా ద్వేషం, కోపం, ప్రతీకార భావన ఉంటే దానిని విడిచిపెట్టే ప్రయత్నం చేయాలి. క్షమించడం వల్ల ఎదుటివారి జీవితం మాత్రమే కాదు, మన జీవితమూ మారుతుంది. మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఆనందం, బలమైన బంధాలు అన్నీ క్షమాభావంతోనే ప్రారంభమవుతాయి. వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో మనిషికి అత్యంత అవసరమైన జీవన నైపుణ్యాల్లో క్షమించే గుణం కూడా ఒకటనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన సమయం ఇది.

# వైభవ్ సూర్యవంశీ చరిత్ర..

మాంచెస్టర్, జులై 6 (ప్రభాత గమనం) : భారత క్రికెట్‌లో మరో చారిత్రక ఘట్టం నమోదైంది. బీహార్‌కు చెందిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి కొత్త రికార్డు సృష్టించాడు. అతి పిన్న వయసులో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆటగాడిగా నిలిచిన వైభవ్.. టెస్ట్ హోదా కలిగిన దేశాల తరఫున టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగానూ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.వైభవ్‌కు జట్టులో అవకాశం కల్పించడంలో ఆలస్యం జరిగిందంటూ ఇటీవల కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కావాలనే అతడి అరంగేట్రాన్ని వాయిదా వేస్తున్నా రంటూ పలువురు అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందిస్తూ అన్ని విమర్శలకు తెరదించారు.ప్రతిభకు మాత్రమే భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రాధాన్యం ఇస్తుందని, ఎవరికీ అన్యాయం జరిగే పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. వైభవ్‌కు సరైన సమయంలోనే అవకాశం లభించిందని, జట్టు యాజమాన్యం తీసుకున్న నిర్ణయం సముచిత మైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో వైభవ్ మరింత రాణించి భారత జట్టులో కీలక ఆటగాడిగా ఎదుగుతాడనే విశ్వాసం వ్యక్తం చేశారు.కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ ఈ క్రమంలో భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న సుదీర్ఘకాల రికార్డును అధిగమించాడు. సచిన్ 16 ఏళ్ల 205 రోజుల వయసులో భారత జట్టుకు అరంగేట్రం చేయగా, వైభవ్ అంతకంటే తక్కువ వయసులోనే ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు.తన తొలి అంతర్జాతీయ మ్యాచ్‌లో వైభవ్ ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేశాడు. కేవలం 10 బంతుల్లో రెండు భారీ సిక్సర్ల సాయంతో 14 పరుగులు చేసి ఔటైనప్పటికీ, అతడి ధైర్యవంతమైన ఆటతీరు అభిమానులు, మాజీ క్రికెటర్ల ప్రశంసలు అందుకుంది. చిన్న వయసులోనే ఒత్తిడిని తట్టుకుని అంతర్జాతీయ వేదికపై ఆత్మవిశ్వాసంతో ఆడిన వైభవ్ భారత క్రికెట్‌కు మరో భవిష్యత్ ఆశాకిరణంగా నిలుస్తాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.





# ఐఫోన్ 17పై భారీ తగ్గింపు..

హైదరాబాద్, జులై 6 (ప్రభాత గమనం) : కొత్త స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్ కొనుగోలు చేయాలనుకునే టెక్ ప్రియులకు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ గుడ్‌న్యూస్ చెప్పింది. సంస్థ నిర్వహిస్తున్న 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) సేల్‌లో భాగంగా యాపిల్ తాజా ఐఫోన్ సిరీస్‌తో పాటు పలు ప్రముఖ బ్రాండ్ల గ్యాడ్జెట్లపై భారీ ధర తగ్గింపులు ప్రకటించింది. ముఖ్యంగా ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై ఏకంగా రూ.20 వేల వరకు తగ్గింపు లభించడం కొనుగోలుదారులను ఆకర్షిస్తోంది.ఈ సేల్‌లో ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ అసలు ధర రూ.1,49,900 కాగా, ఫ్లాట్ డిస్కౌంట్, ఎంపిక చేసిన బ్యాంకు కార్డు ఆఫర్లు, అదనపు క్యాష్‌బ్యాక్‌లతో కలిపి రూ.1,29,900కే అందుబాటులోకి వచ్చింది. ఐఫోన్ 17 బేస్ మోడల్ అసలు ధర రూ.82,900 కాగా, సేల్‌లో రూ.70,900కే లభిస్తోంది. అలాగే ఐఫోన్ 17 ప్రో మోడల్ ధరను రూ.1,12,900కు తగ్గించారు. పాత తరం ఐఫోన్ 15పై కూడా ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.యాపిల్ ఉత్పత్తులతో పాటు పలు ఆండ్రాయిడ్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్లపై కూడా భారీ తగ్గింపులు ఉన్నాయి. శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్26 సిరీస్, గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ మోడళ్లతో పాటు మోటో జీ37 పవర్ స్మార్ట్‌ఫోన్ ఆకర్షణీయమైన ధరలకు లభిస్తోంది. విద్యార్థులు, ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని అసుస్ వివోబుక్ 15 ల్యాప్‌టాప్, రెడ్‌మీ ప్యాడ్ 2, శామ్‌సంగ్ గెలాక్సీ ట్యాబ్ ఏ11ం వంటి పరికరాలపై కూడా ప్రత్యేక డిస్కౌంట్లు అందిస్తున్నారు.ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వినియోగ దారులకు అదనంగా ఐదు శాతం అపరిమిత క్యాష్‌బ్యాక్ లభిస్తుందని సంస్థ వెల్లడించింది. అలాగే పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేసే వారికి అదనపు ఎక్స్ఛేంజ్ బోనస్ కూడా అందుబాటులో ఉంది. పరిమిత కాలం మాత్రమే ఈ ఆఫర్లు అందుబాటులో ఉండనున్నందున ఆసక్తి ఉన్న వినియోగదారులు త్వరగా కొనుగోలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

